# గది చల్లగా వుంది.

మది చల్లగా వుంది. అసలు వాతావరణమంతా ఎంతో హాయిగా, ఆహ్లాదకరంగా వుంది. అతి ఖరీదయిన విదేశీ మద్యం అందమైన పద్యంలా చల్లగా, వెచ్చగా , మెత్తగా, మత్తుగా నన్ను కమ్ముకుంటోంది. ప్రపంచమంతా కొత్త అందాలతోనూ కొండంత వెలుగుతోనూ నిండిపోయినట్టుగా అనిపిస్తోంది.

అప్పుడు సింగపూర్‌లో అత్యంత విలాసవంతమైన ఒక హోటల్లో పదహారో అంతస్తులో వున్న ఒక డీలక్స్ 'సూట్'లో వున్నాను. రేయి ఇంకా లేతగానే వున్న ఆ సమయాన నేనంత హాయిగా వుండటానికి కారణం వుంది. అంతకు కొద్ది గంటల క్రితమే దాదాపు పది కోట్ల రూపాయిల విలువగల వ్యాపార వ్యవహారాన్ని విజయవంతంగా ఫైనలైజ్ చేశాను.

దేశవ్యాప్తంగానే కాక విదేశాలతో కూడా వ్యాపార సంబంధాలు గల ఒక పెద్ద మందుల తయారీ సంస్థలో చాలా పెద్ద పదవిలో వున్నాను నేను. జీతభత్యాలన్నీ కలిపి నెలకి యాభై వేల రూపాయిల దాకా ముడతాయి. పీపీ నరసింహా



# పతివ్రత

— డి. వెంకట్రామయ్య

1994 దీపావళి ప్రత్యేక సంచిక

# కవిగారి భార్య!



అప్పుడు కనిపించిన ప్రతిదాన్ని
కవిత్వీకరించాలని వెర్రి తపన
అప్పుడు ప్రతిరోజూ ఒక వినూత్న సురభిళ
ప్రణయసుమాన్ని నాకు కానుకగా సమర్పించేవాడివిగదూ!

ఇప్పుడు ప్రేయసి స్థానం నుండి
భార్యగా డి- మోషన్ వచ్చాక
కవితా వసంతగాన కోకిల
జీవన వృక్షం నుండి ఎగిరిపోయినవేళ
కవిత్వం వచనంగా పరిణమించినవేళ
అంట్లగిన్నెలూ విడిచిన బట్టలే
నా కవితా వస్తువులైనపుడు
ఇంటి చాకిరీ భూతపుకోరల్లో
చిక్కుకొని ఊపిరాడక విలవిలలాడుతున్నపుడు
అందంగా ఆకర్షణీయంగా లేనని చీదరించుకొంటావు
సాహిత్యగోష్టిలో
టీకప్పు లందించడం వరకే
నా పాత్ర పోషణ పరిమితమైనపుడు
మిత్రబృందంతో నీవు వీథిలోకి నిష్క్రమించినాక
ఇంటికి కాపలాగా
నాలుగ్గోడల మధ్య . . .
బయటి నుంచి వచ్చిన నీవు
ఆరోజు నేను చేసిన వంటకాల గురించి ప్రశ్నిస్తావుగాని
నా సాహితీ వ్యాసంగాన్ని గురించి మాత్రం పొరపాటునైనా
పట్టించుకోవు పెళ్ళై ఎన్నేళ్ళైనా
పిల్లలకు ఆయాగా, నర్సుగా, టీచరుగా
అమూల్యమైన కాలాన్ని సర్వాన్ని వినియోగించినా
నీకు బెడ్ కాఫీ దగ్గరనుంచి అర్థరాత్రి వరకు సకల విధ సపర్యలు చేసినా

ఎప్పుడోసారి అన్నం చిమిడిందని కూర మాడిందని
నా ఆదర్శ గృహిణీత్వానికి అరమార్కు తగ్గిందని
దిగులుముఖం వేలాడ దీస్తావు

వండడం వడ్డించడం కడగడం తోమడం
చర్వితచర్వణాలై జీవిత సౌఖ్యాన్ని వంచించినపుడు
పుస్తక పఠనంలోనైనా ఆనందాన్ని అన్వేషిద్దామనుకొని
తీరిక లేని జీవితంలో తీరికను ఏరుకుని
ఈరోజు ఎలాగైనా చదవక తప్పదని
శపథం చేసి తెరచినపుడు
పుస్తకం తల్లి తన పేజీల చేతుల్తో గుండెలమీద చిచ్చికొట్టి
జోలపాట పాడుతుంది
కవితారంగంలో ఎలాగైనా
నా పేరు నమోదు చేసుకోవాలని
కలం పట్టగానే
నిద్రలో ఉలిక్కిపడి లేచిన పాపాయి
గుక్కపడుతుంది
రేడియోకి కవిత రాస్తూనో
పుస్తకానికి రివ్యూ రాస్తూనో
ప్రశాంతతకు భంగం కలిగిందని
దారుణంగా విసుక్కొంటావు నువ్వు
అప్రయత్నంగా కలం చేజార్చిన చేతులే
పాపాయికి ఉయ్యాలలౌతాయి

ఇక నేనెప్పటికీ కమలాదాసును కాలేను
నేనిప్పుడు కవిగారి భార్యను మాత్రమే.

— మందరపు హైమవతి

రావు పుణ్యమా అని, మన్మోహన్‌సింగ్ పుణ్యమా అని, వారు ప్రవేశపెట్టిన ఆర్థిక, పారిశ్రామిక 'సంస్కరణల' పుణ్యమా అని మా కంపెనీ వ్యాపారం మూడు పువ్వులూ ఆరు కాయలుగా సాగుతోంది. మూడేళ్ళ క్రితం కేవలం అరవై కోట్ల రూపాయిలున్న టర్నోవర్ ఈ ఏడాది రెండు వందల కోట్ల రూపాయిలకి చేరబోతోంది. కంపెనీ ఇంతగా ఎదగడంలో – మా మందుల నాణ్యత, వాటికున్న గిరాకీలతోపాటు నా ప్రతిభా సామర్థ్యాల పాత్ర కూడా చాలా వుంది. ముఖ్యంగా విదేశాలతో వ్యాపార లావాదేవీలు నడపడంలో నన్ను మించినవాడు మరొకడు లేడని మా కంపెనీ అధిపతులకి తెలుసు. అందుకే నేను నోరు విప్పి అడక్కుండానే – నా జీతభత్యాలు కనీసం మరో పాతిక శాతం పెంచాలని కంపెనీ యాజమాన్యం ఇటీవలే నిర్ణయించింది.

ఇవ్వాళ ఫైనలైజ్ చేసిన 'డీల్' గురించి ఇంతకు ముందే ఇండియాకు ఫోన్ చేసి మా ఛైర్మన్‌తో చెప్పాను. ఆయన ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయిపోయాడు. నన్ను పొగడ్తలతో ఆకాశానికెత్తేశాడు. ఇవ్వాళో రేపో తిరిగి వెళ్ళవలసిన నన్ను – 'మరేం తొందర్లేదు; మరో నాల్రోజులుండిరా; నీ యిష్టమొచ్చిన చోటికి వెళ్ళు; నీ యిష్టమొచ్చినప్పుడు రా...' అన్నాడు. ఈ విజయానందాన్ని నా యిష్టమొచ్చిన రీతిలో 'సెలిబ్రేట్' చేసుకోమని కూడా అన్నాడు.

ఆ సంగతి నా కెవరూ చెప్పనక్కర్లేదు. అవసరమైనప్పుడు అహోరాత్రులు అర నిమిషం విశ్రాంతి లేకుండా పనిచెయ్యటంతోపాటు – అవకాశం వచ్చినపుడు ప్రతిక్షణమూ 'ప్రత్యేకమైన' ఆనందాలతో హాయిగా గడపడం కూడా నాకు తెలుసు. ఇదిగో ఇప్పుడలాంటి ప్రయత్నంలోనే వున్నాను.

ఏ దేశంలో ఏ ప్రాంతంలో ఏ హోటల్లో ఎటువంటి 'ప్రత్యేక' సౌకర్యాలూ, సుఖాలూ దొరుకుతాయో నాకు తెలుసు.

సింగపూర్ నాకు కొత్త కాదు. ఈ హోటలూ కొత్త కాదు. సిబ్బందిలో కనీసం సగం మంది నన్ను గుర్తుపడతారు; గౌరవిస్తారు. అయితే ఇప్పుడో చిన్న ఇబ్బంది వచ్చింది. ఈ రాత్రి నా ఆనందాన్ని పెంచుకోడానికీ, నా పడక పంచుకోడానికీ నే కోరిన విదేశీ 'సరుకు' దొరకలేదు. విదేశాల్లో వుండగా దేశవాళీ అందగత్తెలూ, మన దేశపు మదవతులూ నా కెందుకో రుచించరు. కానీ ఇవ్వాళ ఈ హోటల్ వాళ్ళు చేతులెత్తేశారు. ఏదో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కొచ్చిన మూడు వందల మంది ప్రతినిధుల్లో దాదాపు సగం మంది ఆ హోటల్లోనే దిగారు. అందువల్ల 'డిమాండ్' పెరిగి 'సరుకు' తరిగింది. ఇవ్వాల్టికేదో విధంగా నా అభిరుచులూ, ఇష్టాయిష్టాలూ సవరించుకోవాలి; సర్దుబాటు చేసుకోవాలి. తప్పదు.

అప్పటికి గంటన్నర క్రితమే తాగడం ప్రారంభించిన విదేశీ విస్కీ ప్రభావంతో అన్ని సర్దుబాట్లకీ నా మనసు సమాయత్తమౌతుండగా, ఎప్పుడెప్పుడన్న ఆరాటం అధికమౌతుండగా అప్పుడొచ్చిందా అమ్మాయి నా గదిలోకి. ఆమెతో పాటు వచ్చిన కమ్మటి పరిమళం గది నిండా వ్యాపించింది.

లోపలికి రాగానే తలుపు మూసి, చేతిలో వున్న బ్యాగ్ టేబిల్ మీద పెట్టి 'గుడీవినింగ్ సర్...!' అంటూ మెత్తగా నవ్వుతూ నా దగ్గరకొచ్చి నిలబడింది. ముందుకు చాచిన నా చేతినీ, నా కను సైగల్నీ అందుకుంటూ సోఫాలో నా పక్కనే కూర్చుంది.

ఆడవాళ్ళ వయసు – ముఖ్యంగా ఇటువంటి 'వృత్తి'లో వున్నవాళ్ళ వయసు అంచనా వెయ్యటం అంత తేలిక కాదు. పైపై మెరుగులూ, అతికించుకునే అందాలూ ఎక్కువగా వుంటాయి. కాని ఈ అమ్మాయిలో అటువంటి నకిలీ అందాలు కనబడ్డం లేదు. బ్లూకలర్ జీన్ పాంటు తొడుక్కుని, టీ షర్టు అందులో టక్ చేసింది. పొట్టిగా కత్తిరించిన జుట్టు దుబ్బులా విరబోసుకోకుండా అనువుగా అందంగా దువ్వుకుంది. ముఖానికి చాలా స్వల్పంగా మేకప్ వుంది. మెళ్ళో ఓ సన్నటి గొలుసుంది. చేతికి సాధారణమైన గడియారం వుంది. చెవులకి మరీ చిన్నవీ, మరీ పెద్దవీ కాని

రింగులున్నాయి. పెదాలకి పూసుకున్న లేత గులాబి రంగు లిప్‌స్టిక్ చెదరకుండా సన్నటి చిరునవ్వుంది.

ఆమె వయసు ఎట్టి పరిస్థితుల్లోనూ ముప్ఫయ్యేళ్ళకి మించ టానికి వీల్లేదని అంచనా వేశాను. నాదీ ఆమెదీ ఒకటే దేశమని గ్రహించడానికి నా కాట్టే సమయం పట్టకపోయినా, ఆమె స్వరాష్ట్రం కేరళ అనీ, ఆమె భర్త హైదరాబాదీవాడనీ, అతనింకా అక్కడే వున్నాడనీ, సుమారు మూడేళ్ళనించీ ఆమె సింగపూర్లో వుంటూ ఒక పెద్ద ఆస్పత్రిలో నర్స్‌గా పనిచేస్తోం దనీ తెలుసుకోటానికి నా తెలివితేటలూ, వాక్చాతుర్యమూ, రెండు మూడు గంటల సమయమూ వినియోగించవలసి వచ్చింది.

ఇటువంటి సందర్భాల్లో సమయం 'వృథా' కావటమూ అనవసరమైన మాటల్తో 'ఆలస్యం' జరగడమూ ఎవరికీ ఇష్ట ముండదు. 'కష్టమర్ల'తో తమ పూరూ పేరూ కూడా సరిగా చెప్పని ఇటువంటి ఆడవాళ్ళు తమ వివరాలు చెప్పడానికి అసలే ఇష్టపడరు. కాని ఈ అమ్మాయి ఎందుకోగాని అందరిలాంటి దనిపించటంలేదు. అందంలోనే కాదు – ఆమె మాటలో, చూపులో, స్వచ్ఛమైన ఆమె నవ్వులో, అసలామె ప్రవర్తన లోనే ఏదో అపూర్వమైన ఆకర్షణ, అరుదయిన నిజాయితీ వున్నట్టు నాకనిపిస్తోంది. పైకి కనిపించే అందాలకన్నా ఎంతో అందమైన, గొప్పదైన మనసు ఆమెకుందని నా కెందుకోగాని అనిపిస్తోంది. అన్నట్టు ఆమె పేరు మేరీ!

* * *

మరో రెండు రోజులు నేను సింగపూర్లోనే ఎప్పుడు ఏ దేశ మెళ్ళినా, అక్కడ దొరికే బట్టలూ, ఎలక్ట్రానిక్ వస్తువులూ, కాస్మొటిక్స్, బొమ్మలూ, ఇంటి అలంకరణకీ, వంటింటి వాడ కానికీ పనికొచ్చే సామగ్రి సైతం కొని, సూట్‌కేసుల నిండా నింపుకుని రావడం నా కలవాటు. ఈసారి కూడా పెద్ద లిస్టే ఇచ్చింది మా ఆవిడ. జేబు నిండా డబ్బుండాలేగాని సింగపూర్లో దొరకని వస్తువంటూ వుండదు.

ఇండియాకి తిరుగుప్రయాణం కట్టే ముందు రోజున నాతోపాటు షాపింగ్‌కి రమ్మని మేరీని ఆహ్వానించాను. నాకు తోడుగా వుంటుందనేకాక, ఆ అమ్మాయి కేదయినా మంచి 'గిఫ్ట్' కొనిద్దామనే ఆలోచన వుంది. హోటల్లో నా గది కొచ్చిన రెండు రాత్రులూ కూడా ఆమె 'ఫీజు'కి అదనంగా నేనివ్వబోయిన 'టిప్' వద్దని మర్యాదగానే తిరస్కరించింది. 'మరబొమ్మలా కాకుండా మనిషిగా చూశారు; ఒక స్నేహితు రాలిగా చూశారు... నాకంతేచాలు' అంది.

ఒక షరతు మీద నాతో షాపింగ్‌కి రావటాని కంగీక రించింది మేరీ. షాపింగ్ కార్యక్రమం ముగిశాక తనుండే చోటికి వెళ్ళి, తనతోపాటు భోంచెయ్యాలంది. తనే వండి పెడ్తానంది. ఏదైనా మంచి రెస్టారెంట్‌కి తీసుకెళ్ళి, ఆమె కోరినవన్నీ తినిపించాలనే ఉద్దేశంతో వున్న నేను చివరికి ఆమె కోరిన ప్రకారమే వెళ్ళక తప్పలేదు.

* * *

ప్రపంచంలోని ప్రముఖ వ్యాపార కేంద్రాల్లో ఒకటిగా ఎది గిపోయిన సింగపూర్ మహానగరంలో ప్రపంచంతో పాటు ఎదగలేకపోయిన సామాన్యులు నివసించే ఒక ప్రాంతానికి నన్ను తీసుకెళ్ళింది మేరీ. ఆమె అద్దెకుండే ఫ్లాట్ కూడా సామాన్యంగానే వుంది. ఆ ఒకటిన్నర గదుల్లో అర గది ఆమె వంటిల్లు కాగా, లివింగ్ రూమ్, బెడ్ రూమ్, డ్రెస్సింగ్ రూమ్, డ్రాయింగ్ రూమ్ అన్నీ కలిపి ఒక చిన్న గది మాత్రమే. కాని అందులోనే ఒక చిన్న సోఫా, ఒక మంచం, ఒక డ్రెస్సింగ్ టేబిల్, మరికొన్ని సామాన్లూ అందంగా, పొందికగా సర్ది వున్నాయి. గది శుభ్రంగా వుంది. ఒక వైపు గోడ మీద ఏసుక్రీస్తు, మేరీమాతలతోపాటు అయ్యప్ప, ఏడుకొం డలవాడూ కూడా ఎక్కి కూచున్నారు. ఆదేమిటా అని ఆశ్చర్యంగా చూస్తున్న నాతో – "మా అమ్మ మళయాళీ క్రిస్టి యన్; మా నాన్న ఆంధ్రా మంచి ఉద్యోగరీత్యా కేరళ వచ్చి మా అమ్మని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ఆయన హిందువు. అంచేత మా ఇంట్లో ఎవరి మతం వాళ్ళదయినా అందరమూ కలిసి చర్చికీ వెళ్ళేవాళ్ళం; గుడికీ వెళ్ళే వాళ్ళం" – అని నవ్వింది మేరీ. టేబిల్ మీద వున్న ఒక ఫోటో తీసి నా చేతికిస్తూ – 'మావారు' అంది మెరిసే కళ్ళతో. అది వాళ్ళ పెళ్ళి ఫోటోలా వుంది. అందులో కనిపించే మేరీ మొగుడు నాకేమీ నచ్చలేదు. 'కాకి ముక్కుకి దొండ పండు' అన్నట్టుగా వుంది వాళ్ల జంట. ఆ మాటే అనేశాను, ఆమె ఏమనుకుంటుందోనన్న ఆలోచనయినా లేకుండా.

మరోసారి మధురంగా నవ్వింది మేరీ. "మాది కూడా ప్రేమ వివాహమే... నర్స్ ట్రైనింగ్ కోసం నేను హైదరా బాద్‌లో వుండగా ఆయన్తో పరిచయమైంది. ఒక ప్రయివేటు కంపెనీలో చిన్న ఉద్యోగం చేసేవాడు..." అంది.

"ఇప్పుడు చెయ్యటం లేదా...?"

"లేదు... ఈ మధ్య జబ్బు చేసి మానేశాడు..."

"ఏం జబ్బు...?"

నా ప్రశ్నకి వెంటనే సమాధానం చెప్పలేదు మేరీ. అప్ప టిదాకా ఆనందంగా వెలుగుతున్న ఆమె మొహం క్రమంగా కళ తప్పింది. బయటికి కక్కనూలేని, మింగనూలేని ఏదో బాధ ఆమె గొంతు కడ్డం పడుతోంది. కాస్సేపటికి తమా యించుకుని – "పోన్లెండి... ఇప్పుడు ఆ కథంతా ఎందుకు... నా సొదంతా వింటూ కూర్చుంటే మీ మూడ్ కూడా చెడుతుంది... వద్దులెండి..." అంది.


నిజమే. ఈ రాత్రి ఒక్కటే నాకు మిగిలింది. ఈ రాత్రి ఇరుకు గదిలోనే గడపటమా, భోజనమయ్యాక మేరీని మళ్ళీ హోటల్‌కి తీసుకెళ్ళటమా అన్న ఆలోచనలో వున్నాను. ఇప్పటి అమ్మాయి వ్యవహారం చూస్తే ఏదో ఏడుపు కథ వినిపించే ట్టుగా వుంది. అయినా పైకి మాత్రం – "ఫర్వాలేదు మేరీ... చెప్పు.. యూ ఆర్ మై ఫ్రెండ్ నౌ... నీ విషయాలు వినాలన్న ఆసక్తి నాకూ వుంది... చెప్పు"... అన్నాను.

అప్పటికే చీకటి చిక్కబడింది. మేరీ లేచి లైటు వెలిగిం చింది. నేను కూర్చున్న సోఫా వంట గది గుమ్మానికి దగ్గరగా లాగి, వంట ప్రయత్నాలు ప్రారంభించింది. ఫ్రిజ్‌లోంచి 'కోక్' తీసి, గ్లాసులో పోసినా చేతికిచ్చింది. "సారీ సర్... నా

## అమలిన చరిత్ర

ఈ పాద ముద్రలు చూస్తే భయం కలుగుతుందా
ఈ నెత్తుటి సెలయేళ్ల ధ్వని వణికిస్తుందా
ఇవి నిన్నటి పాదముద్రలు కావు
చరిత్రపుటల్లో నువు అద్దిన వేలుముద్రలూ కావు
తెగిపడిన శంబూకుడి శిరస్సు నుంచీ
పంటపొలాల్లో వాలుతున్న తలల వరకు
గురుద్రోహాల ఆత్మవంచనల దక్షిణల క్రింద
మా బొటనవేళ్లే మీ చరిత్ర పాళీలు కదా
మలాలు తినిపించిన నిర్లజ్జావర్తమానం
సరిహద్దురేఖ వరకు
మీవి ఒకటే రహదార్లు
మావి ఖాళీ బాటలు
ఇన్నాళ్లూ ఈ మట్టి చేతుల్నెవరు దొంగిలించారో
నన్ను మలినుడ్ని చేసి ఊపిర్లెవరు పీల్చారో
నా స్వేచ్ఛనీ శరీరాన్నీ సర్వాన్నీ
ఎవడు బంధించాడో
వాడే నా చుట్టూ కట్టిన గోడల మీద
మానవత్వాన్ని కుమ్ముతున్నా
శతాబ్దాల నుండి పల్లవి లేనిపాటకు
పల్లవి సమకూరుస్తున్నాను.
నడుస్తున్న కాలం మీద మణి కిరీటాన్ని నేను
మట్టి చరిత్ర వినా
మలిన చరిత్ర లేని వాణ్ణి

– డాక్టర్ చిన్న అయిలయ్య



# జీవ చైతన్యం

రెప్పల గూటిలో కనుపాపలు
నిదుర కోసం ఆవులిస్తున్నప్పుడు
నిదుర మైదానంలోకి దూకి గంతులెయ్యాలని
కలల కుందేళ్ళు నక్కి చూస్తున్నప్పుడు
వాయుతంత్రుల మీద వచ్చి చేరిన నీ పాట
నా అంతరంగాన్ని అంతుపట్టని నృత్యప్రక్రియను చేసి
చీకటి వేదిక మీద రాత్రంతా నర్తింపజేస్తూనే వుంది
నిదరలో తప్ప కలలు గనడం తెలియనినాన్ని
కలలోనే నిద్రపుచ్చావు గదా
పిల్లకాలువ లాంటి హృదయాన్ని సాగరంలా చేసి మథించావుగదా
మన మధ్య మురికి కాలువ మూడంతస్థుల భవనాల
అంతరాన్ని దాటి
బైబిలో ఖురానో
మందిరమూ మసీదో గీచిన విభజన రేఖను తుడిచి
కేవలం నీ పాట మనిద్దరినీ ఏకం చేసి
హృదయాంతరాలలో ఎక్కడో ఘనీభవించిన జీవచైతన్యాన్ని వెలికితీసింది
నేస్తం, ఈ జన్మకు నేను నీ శ్రోతను మాత్రమే
మరుజన్మంటూ వుంటే
పాటనై పుడతా
నీ గళంలో జీవం పోసుకుని
మృత్యువును ధిక్కరిస్తా
విశ్వపు అణువణువునా విస్తరించి విజయకేతన మెగురవేస్తా

— మహ్మద్ రఫీ



యింట్లో హాట్ డ్రింక్స్ వుండవు...నేను తాగను. నా చేత్తో ఎవరికీ ఇవ్వను..." అంది క్షమాపణ చెబుతున్నట్టుగా. అలాంటప్పుడు 'మందు' లేకపోవడం నా కిబ్బందిగానే వుంది. ఈ రాత్రి కింక మందూ లేదు. మంచి విందూ లేదు... ఈవిడ ఏం వండుతుందో, ఏం పెడుతుందో అనుకుంటూ, నా అసంతృప్తినీ, అనుమానాన్నీ ఆమె గమనించకుండా జాగ్రత్త పడుతూ – "ఫర్వాలేదు... నో ప్రోబ్లెమ్..." – అన్నాను.

"మీకు మందివ్వలేకపోయినా మంచి భోజనం పెడతానండి... ఐ యామే గుడ్ కుక్...!" అంది మేరీ నవ్వుతూ.

ఆ తర్వాత మా సంభాషణ కొంతసేపు దేశ విదేశాల వంటకాల గురించీ, ముఖ్యంగా ఆంధ్ర, కేరళ ప్రాంతాల వంటల గురించీ సాగింది. అటు తిరిగి, ఇటు తిరిగి మళ్ళీ ఆమె కుటుంబ వ్యవహారాల వేపే మళ్ళింది. వంట చేస్తూనే తన కథ కొనసాగించింది మేరీ.

"పెళ్ళయ్యాక రెండు మూడేళ్ళు మా సంసారం హాయిగానే గడిచింది... వెంట వెంటనే ఇద్దరు పిల్లలు పుట్టారు... ఒక బాబు... పాప... బాబు అచ్చం ఆయన పోలికే... ఎలా అయ్యిందోగాని ఆయనకి తాగుడు అలవాటయ్యింది... దానికితోడు పేకాట కూడా... ఆయనకొచ్చే కొద్దిపాటి జీతమూ ఆయన ఖర్చులకే చాలేది కాదు... పదీపరకా నా జీతంలోంచి కూడా తీసుకునేవాడు... నేనప్పుడు 'ఉస్మానియా'లో పనిచేసే దాన్ని... అటువంటి పరిస్థితుల్లో మా అత్తమామలు కూడా వచ్చి మా పంచనే చేరారు... వాళ్ళకి మా ఆయనొక్కడే కొడుకు... అప్పటికీ ఆయన తాగుడు, పేకాట మానలేదు... నేనెంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. నా ఒక్కదాని సంపాదనతో ఇల్లు గడవడం కష్టమైపోయింది... అప్పులు చెయ్యక తప్పలేదు... అవసరాలతోపాటు అప్పులు పెరగడం తప్ప, చేసిన అప్పులు తీర్చే మార్గం లేకుండా పోయింది... అటువంటి దశలో ఒక స్నేహితురాలి సహాయంతో నాకిక్కడ ఉద్యోగం దొరికింది... నేనొక్కదాన్నీ ఇక్కడికొచ్చి ఉద్యోగం చెయ్యటం మా ఆయనకీ ఇష్టంలేదు, మా అత్తమామలకీ ఇష్టం లేదు... కాని ఏం చేస్తారు? వాళ్ళకి డబ్బు కావాలి... నాకక్కడ వచ్చే దానికంటే ఏడెనిమిది రెట్లు ఎక్కువ జీతం ఇస్తున్నారిక్కడ... తన అవసరాలు తీరతాయని వాళ్ళొప్పుకుంటే, నాలుగేళ్ళు కష్టపడితే అప్పులు తీరతాయనీ, నా సంసారం చక్కబడుతుందనీ నేనాశపడ్డాను... అన్ని అలవాట్లూ మానుకుంటాననీ, నేనూ పంపే డబ్బుతో అప్పులన్నీ తీర్చేసి మిగిలింది బ్యాంకులో వేస్తాననీ మా ఆయన ఒట్టేసి చెప్పాడు... నమ్మాను... అయన్ని వదిలి, ముక్కుపచ్చలారని నా బిడ్డలిద్దర్నీ కేరళలో నా తల్లిదండ్రుల దగ్గర వదిలి, గుండె రాయి చేసుకుని ఇక్కడికొచ్చాను... కొన్నాళ్ళు అంతా సవ్యంగానే సాగుతున్నట్టనిపించింది... నా కనీసావసరాలకి పోను మిగిలిన జీతమంతా పంపేదాన్ని... మా ఆయన తాగుడు మానలేదనీ, ఆఫీసుకు సరిగా వెళ్ళకపోవటంచేత వున్న కాస్త ఉద్యోగమూ ఊడిందనీ నాకు కొంత ఆలస్యంగా తెలిసింది...

'నేను పంపిన డబ్బు అందిన విషయం తప్ప మిగతా వివరాలేమీ తెలియటం లేదు నాకు... ఆయన రాసే ఉత్తరాలూ తగ్గాయి, అందులో రాసే విషయాలూ తగ్గాయి... అసలు అక్కడేం జరుగుతోందో అర్థంకావటం లేదు... ఇక లాభం లేదనుకుని నెల రోజులు సెలవు తీసుకుని ఇంటికెళ్ళాను... వెళ్ళినదాన్ని మళ్ళీ మూణ్ణెల్లవరకూ వెనక్కి రాలేకపోయాను...

'నేను వెళ్ళేసరికి మా ఆయన తాగుడు మానేశాడు... మానకపోతే మరింక బతకడని డాక్టర్లు చెప్పారట... ఆయన తాగుడు మానేసినందుకు ఆనందించే అవకాశం నాకు దొరకలేదు... ఆయన కిడ్నీస్ రెండూ చెడిపోయాయనీ, కొద్ది రోజులు మందులతోనూ, డయాలిసిస్‌తోనూ గడిచినా, బతికి బయటపడాలంటే మూత్రపిండాల మార్పిడి ఒక్కటే మార్గమనీ కూడా చెప్పారట డాక్టర్లు... ఆ వార్త విని నేను కుంగిపోయాను... కుమిలిపోయాను... ఆయన మీద అప్పటి వరకూ వున్న కోపమంతా పోయింది... చిక్కి, సగమైపోయి మంచానికంటుకుపోయిన నా భర్తని చూస్తే నా గుండె తరుక్కుపోయింది..."

వంట పూర్తయింది. రెండు వైపులా రెండు కుర్చీలు మాత్రమున్న చిన్న డైనింగ్ టేబిల్ మీద ప్లేట్లూ, గ్లాసులూ, తను చేసిన వంటకాలూ సర్దుతోంది మేరీ. ఆ పని పూర్తయ్యాక – "వడ్డించమంటారా, ఇంకాసేపు ఆగుతారా...?" అని అడిగింది.

"నీ యిష్టం... ఐయామ్ నాటెనీ హర్రీ..." అన్నాను.

"ఒక నిమిషం, ఇప్పుడే వస్తాను..." అంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్ళి మొహం కడుక్కు వచ్చింది మేరీ. ఎంత ఆపుకున్నా ఆగని కన్నీటి వెల్లువ నాకు కనబడకుండా వుండేందుకే ఆమె బాత్‌రూమ్‌లోకి వెళ్ళిందని కాస్త ఆలస్యంగాగాని నా కర్థం కాలేదు.

నిజంగా బాగా వంట చేసింది మేరీ. ఒకటి రెండు మళయాళీ వంటకాలు కూడా చేసింది. కొసరి కొసరి వడ్డిస్తూ ఏదీ వదలకుండా తినిపించింది. తను మాత్రం వూరికే కెలకడం తప్ప, తనివిదీరా తినలేదు. తింటున్నప్పుడు ఎవరమూ ఎక్కువగా మాట్లాడలేదు.

మిగిలిన కథ త్వరగానే ముగించింది మేరీ. ముగింపు నేనూహించినంత బరువుగా గాని, ఆశ్చర్యకరంగా గాని ఏమీ లేదు. అటువంటి పరిస్థితుల్లో సగటు భారతీ నారీమణి ఏం చేస్తుందో మేరీ కూడా అదే పని చేసింది. అన్నేళ్ళు తను కూడబెట్టింది కాక తలతాకట్టుపెట్టి దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి భర్తకి మూత్రపిండాల మార్పిడి చేయించింది. అతగాడి బంధుమిత్రుల్లో 'దాత'లెవరూ దొరక్క, డబ్బిచ్చి కొనే తాహతు లేక తనదే ఒక కిడ్నీ ఇచ్చింది. ఖర్చు తడిసి మోపెడయినా, ఆపరేషన్ విజయవంతంగా జరిగింది.

"మేజర్ ఆపరేషన్ గనక ఆయన్తోపాటు నేనూ చాలా రోజు

# భయం తల్లి-బాధ సోదరి



**-శశికాంత్ శాతకర్ణి**

బైండింగ్ కార్మికుడు చిన్నారావు
అప్పడప్పుడు నా దగ్గర కొచ్చి
తన గోడు వెళ్ళబోసుకుంటాడు
ఒక రోజున మా సంభాషణ-
నేను: ఎందుకయ్యా ప్రతిదానికీ అంత భయపడతావు?
చిన్నారావు: ఏమన్నారు, భయపడుతున్నానన్నారా?
భయంమీద ఒక గ్రంథమే రాయగలను సార్ నేను
మా అమ్మను చూస్తే మీరూ దానికి ఒప్పకొంటారు
మా అమ్మ అనే అసందర్భ దృశ్యానికి
భీతితో దూరంగా పారిపోకపోతే
మీరే ఆ గ్రంథం రాస్తానంటారుసార్
ఆమె స్త్రీయే, కాదనను
కాని తల, చేతులు, కాళ్లు భయంతో
అన్నీ మొండెంలోకి కూరుకుపోయాయి
భయంతో స్థాణువు అయిన మరిగుజ్జు ఆమె!
ఆమె దేహం నుంచి
భయం సతతం స్రవిస్తూ వుంటుంది
మా ఇల్లు, మా దేహాలు, మా ఆత్మలు
నేను భ్రమపడుతున్నాననుకుంటున్నారా?
నేను అద్దంలోకి చూసుకుంటే
కుళ్ళిపోయిన కూరగాయముక్కలు, తుక్కుతో
నిండిన చెత్తడొక్కు నాకేసి చూస్తూ కనిపిస్తుంది
కుళ్ళిపోయిన ఆ తుక్కు మరింత కుళ్ళి
బుడగలు బుడగలుగా దుర్వాయువులు విడుస్తుంది.
ఆ కుళ్ళిపోయిన చెత్తడొక్కు నా ఆత్మేసార్!
అది ప్రమాదకరం కాదంటారా
సంయమన శక్తి అడుగంటిపోయాక
కూడా దాని ఒత్తిడి శక్తి అలాగే
అణిగి వుంటుందంటారా?
నేను: ప్రతిదానికీ అంతబాధపడకు చిన్నారావ్,
కొంచెం నిర్లిప్తంగా వుండడం నేర్చుకో!
అతడు:
ఏమిటీ బాధ అంటున్నారా?
మా చెల్లెలి వివాహం బాధతోటే చేశాము
ప్రతిరాత్రి ఆమె భర్త ఆమె చర్మాన్ని ఒలుస్తాడు
ఉడికిన బంగాళా దుంపను చిదిమినట్టు
తన ఆకలి నోటికి ఆమెను
కబళాలుగా అందించుకొంటాడు
తిరిగి మర్నాడు ఉదయం
తన నోటి నుండి ఆమెను బయటకు
వమనం చేస్తాడు
ఆమె కేకలు, అరుపులు ఒక్కటీ బయటకు వినబడవు
ప్రతి అరుపు, ప్రతికేక
సూపర్‌సానిక్ రాక్షసిగా మారి
నేరుగా నా ప్రక్కమీదకు వచ్చి
నా దేహంలోని ఒక్కొక్కఅవయవాన్ని
నమిలి నన్ను చిత్రవధ చేస్తుంది
నేను విసిగిపోయాను సార్
అన్నాడతడు
అతడిగోడుకు నేనూ విసిగిపోయాను
నేను:
అయితే ఏమిటంటావు ఇప్పుడు?
అతడు:
అంతా విని
ఏమిటంటావు అని అడుగుతున్నారా సార్?
ఈ భూగోళాన్ని, ఈ సమస్త విశ్వాన్ని
నా లోంచి వెలువడే ఒకే ఒక్క
అణువిస్ఫోటనంతో
పేల్చేయబోతున్నాసార్!

లపాటు అక్కడే వుండి విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది... కొన్నాళ్ళు ఇద్దరమూ వెళ్ళి కేరళలో మా అమ్మా, నాన్నల దగ్గరున్నాం. ఆయన మళ్ళీ మామూలు మనిషయ్యాడు... ఇదంతా జరిగి ఒక ఏడాది కావస్తోంది...

సంతోషంగా తిరిగొచ్చి డ్యూటీలో చేరాముగాని, అప్పల మాట తల్చుకుంటే అన్నం సయించలేదు... కంటి మీద కునుకు రాలేదు... ఆస్పత్రిలో నాకొచ్చే జీతం ఏ మూలకీ చాలటం లేదు... అటువంటి పరిస్థితుల్లో సుమారు ఆర్నెల్ల క్రితం నాతో పనిచేసే ఒక నర్సు నాకీ మార్గం చూపింది... మరో మార్గం లేక అప్పట్నించీ కొన్ని పెద్ద హోటళ్ళలో మీబోటి పెద్దవారికి నా ఒళ్ళమ్ముకోవటం ప్రారంభించాను... ఇప్పుడు నా 'ఆదాయం' బాగానే వుంది... మరో ఏడాది కష్టపడితే అప్పలు తీరతాయి... ఈలోగా ఇక్కడి ఆస్పత్రితో నా కాంట్రాక్టు గడువూ ముగుస్తుంది"

"ఇండియా తిరిగి వెళ్ళేసరికి అప్పలు తీర్చగా కాస్తో కూస్తో నా దగ్గర డబ్బు మిగులుతుంది... నా కున్న అనుభవంతో ఏదో ఒక ఆస్పత్రిలో ఉద్యోగం దొరుకుతుంది... మీబోటి వారెవరయినా కనికరిస్తే మా ఆయనక్కూడా మళ్ళీ ఏదో చిన్న ఉద్యోగం దొరక్కపోదు... ఆ తర్వాత నా బిడ్డల్ని నేను తెచ్చుకుని ఎప్పటికైనా సరే... ఎక్కడో ఒక చోట ఎంత చిన్నదైనాసరే ఒక ఇల్లు ఏర్పాటుచేసుకోగలిగితే చాలు... నా భర్తతో, నా బిడ్డలతో కలిసి మళ్ళీ నెనకటిలా వుండగలిగితే చాలు...!"

ఇప్పడామె కళ్ళలో గతం తాలూకు నెతల జాడలేదు... రేపటి గురించి కంటున్న కమ్మటి కలల వెలుగులున్నాయి.

మరో గంట తర్వాత - నేను హోటల్‌కి తిరిగొచ్చే ముందు నాకు వీడ్కోలు చెబుతూ - "నాకో చిన్న సహాయం చెయ్యండి... ఈ మధ్య మళ్ళీ మావారి దగ్గర్నించి ఉత్తరాలు సరిగా రావటంలేదు... అడ్రసిస్తాను... ఆయనెలా వున్నారో ఏమిటో కాస్త కనుక్కోండి... జాగ్రత్త... మా ఆయనా, మా అత్తమామలూ అసలే అనుమానం మనుషులు... ఇక్కడ నా విషయాలు ఏ మాత్రం తెలిసినా కొంప మునుగుతుంది..." అని అడిగింది మేరీ. వీలైతే తన భర్తకి ఎక్కడయినా చిన్న ఉద్యోగం ఇప్పించమని కూడా అర్థించింది.

అలాగేనన్నాను. అదెంతపని అన్నాను.

* * *

సంవత్సరానికి మూడు వందల అరవై రోజులూ బిజీగా వుండే బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ని నేను. నా కంపెనీ వ్యవహారాలు తప్ప, నా ప్రమోషన్లు తప్ప, నా ఆస్తులూ, అంతస్తులూ పెంచుకోవడం తప్ప మిగతా విషయాలేమీ పట్టవు నాకు. పట్టించుకునే తీరిక కూడా వుండదు. అందుకే మేరీ విషయం గుర్తురావడానికీ, ఆ తర్వాత ఆమె భర్త గురించి ఆరా తియ్యడానికీ దాదాపు ఆర్నెల్లు పట్టింది నాకు.

మేరీ భర్త బాగానే వున్నాడు. గుండ్రాయిలా తిరుగుతున్నాడు. నాబోటి వాళ్ళ అవసరం లేకుండా అతనే ఏదో చిన్న ఉద్యోగం వెతుక్కున్నాడు. కొత్త ఉద్యోగంతోపాటు కొత్త భార్యని కూడా తెచ్చుకున్నాడు. సింగపూర్లో మేరీ ఏం చేస్తోందో, అంత డబ్బు ఎలా సంపాదిస్తోందో అతని శ్రేయోభిలాషులు కొందరు అతనికి నమ్మకమైన సమాచారం అందించారు. భర్తనీ, బిడ్డల్నీ వదిలేసి, దేశం కాని దేశంలో ఒంటరిగా వుంటూ ఉద్యోగం వెలగబెట్టడమే కాక, అక్కడ అన్నివిధాలా 'చెడి'పోయిన మేరీని ఆమె భర్త, అత్తమామలే కాదు - తల్లిదండ్రులు కూడా క్షమించలేకపోయారు!

నాకు తెలిసిన విషయాలు మేరీకి తెలియపర్చవలసిన అవసరం కూడా లేకపోయింది. ఆ తర్వాత కొద్ది కాలానికే మేరీ చనిపోయింది ఎయిడ్స్ వల్లనో, 'రీనల్ ఫెయిల్యూర్' (మూత్రపిండాలు చెడిపోవటం) వల్లనో మాత్రం నాకు వివరాలు తెలియలేదు. ◆